

గవర్నర్ తమిళి సై నుంచి అవార్డు అందుకుంటున్న అరుణ


చందానగర్‌లో.. వేడుకల్లో కార్పొరేటర్ మంజులరఘునాథ్‌రెడ్డి తదితరులు


గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో ..

ఘనంగా మహిళా దినోత్సవం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం శేరిలింగంపల్లి సర్కిల్ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారన్నారు. అనంతరం వివిధ రంగాల్లో కృషి చేసిన మహిళలను సత్కరించి బహుమతులు అందజేశారు.

- శేరిలింగంపల్లి



గచ్చిబౌలి హెచ్‌సీయూలో ఏబీవీపీ ఆధ్వర్యంలో..


ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ..


హెచ్‌సీయూ ఆర్టీసీ డిపోలో..


గంగా ఫిల్లింగ్ స్టేషన్‌కు వచ్చిన మహిళకు గులాబీ అందజేస్తున్న దృశ్యం

దుకాణం సీజ్.. లైసెన్స్ రద్దు



శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి హుడా ట్రేడ్ సెంటర్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఓ దుకాణాన్ని జీహెచ్‌ఎంసీ అధికారులు బుధవారం సీజ్ చేశారు. శేరిలింగంపల్లి సర్కిల్ ఏఎంఅండ్ హెచ్‌ఓ డాక్టర్ నగేష్, జోనల్ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ అబ్దుల్ బాసిత్ తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సీజనల్ ఫ్రూట్స్ అంటూ అమీషా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట లైసెన్స్ తీసుకున్నారు. కానీ పోర్క్ విక్రయాలు, ఆన్‌లైన్‌లో విక్రయాలతో పాటు ఇతర వాటిని అక్రమంగా నిల్వ చేయడం, తయారు చేసిన వాటిని ఎప్పటి వరకు వినియోగించవచ్చో తెలిపే తేదీలు లేకపోవడంతో దీన్ని సీజ్ చేయడంతో పాటు లైసెన్స్‌ను రద్దు చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో నిర్వాహకులు జీహెచ్‌ఎంసీ అధికారులపై పరుష పదజాలానికి దిగడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సమస్యలకు శాశ్వత పరిష్కారం

- కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

రాయదుర్గం: కాలనీలు, బస్తీలలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నామని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. గచ్చిబౌలి డివిజన్‌లోని ప్రశాంత్ హిల్స్‌కాలనీలో ఆయన బుధవారం పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీ, బస్తీలో పూర్తి స్థాయి మౌలిక వసతుల కల్పనకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం సీసీరోడ్డు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆర్ వెంకటేష్, రాఘవేంద్ర, వరలక్ష్మీ, వర్క్‌ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, ప్రశాంత్‌హిల్స్ కాలనీవాసులు పాల్గొన్నారు.


ప్రశాంత్‌హిల్స్ కాలనీలో పర్యటించిన గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్: ఓల్డ్ ముంబాయి రోడ్డు, శంకర్‌నగర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ రాజ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. శేరిలింగంపల్లి సర్కిల్‌లో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో భాగంగా గురువారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు చందానగర్ మెయిన్ రోడ్డు, బీహెచ్‌ఇఎల్ ఏరియా, వేముకుంట, ఓల్డ్ ముంబాయి రోడ్డు ప్రాంతాలు, అదే విధంగా ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు శంకర్‌నగర్ ఫీడర్ పరిధిలోని చందానగర్ మెయిన్ రోడ్డు, శిల్పా ఎన్‌క్లేవ్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని తెలిపారు.

17న విగ్రహ ప్రతిష్ఠ

పటాన్‌చెరు :చిట్కుల్‌లో 17వ తేదీ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పటాన్‌చెరు మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో భక్తి భావం పెంపొందించేందుకు నూతన దేవాలయాల నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమానత్వం మహిళ హక్కు

పటాన్‌చెరుటౌన్: సమానత్వం మహిళల హక్కుఅని, రాజ్యాంగంలోని సమానత్వం, స్వేచ్ఛ, లౌకిక విలువలు, సామాజిక న్యాయ సూత్రాలను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని హైదరాబాద్‌లోని దృష్టి వెల్‌నెస్ క్లినిక్ వ్యవస్థాపక డైరెక్టర్, మానసిక వైద్యురాలు డాక్టర్ పూర్ణిమనాగరాజు అన్నారు. గ్లోబల్ టాలెంట్ స్ట్రాటజీస్ కన్సల్టెంట్, సలహాదారు లేఖశిష్టతో కలిసి ఆమె రుద్రారంలోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బుధవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల భద్రత కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతిఒక్కరూ అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు. గీతం మహిళా సాధికారత కమిటీ సమన్వయకర్తలు డాక్టర్ ప్రసన్న, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ వెస్ట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.అక్కలక్ష్మి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి, లక్ష్మీ, డాక్టర్ దేవి తదితరులు పాల్గొన్నారు.


డా. పూర్ణిమను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

కూరగాయల ధరలు



శేరిలింగంపల్లి: నల్లగండ్ల మార్కెట్‌లో.. టమాట 25, పచ్చిమిర్చి 40, బెండ 60, కాకర 50, దొండ 50, దోస 50, ఆలు 20, చామ 100, కీర 30, బీర 50, వంకాయ 50, గోకర 50, బీన్స్ 50, బీట్‌రూట్ 30, క్యాప్సికమ్ 50, క్యాబేజీ 15, క్యారెట్ 30, చిక్కుడు 50, ఉల్లి 100 (5 కేజీలు), ములక్కాయలు (2) 10 , క్యాలీఫ్లవర్ (1) 20, సొరకాయ (కేజీ) 20, అల్లం 80, వెల్లుల్లి 90.



విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

రాయదుర్గం: విజయ గణపతి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. జీపీఆర్‌ఏ క్వార్టర్స్‌లోని రాజరాజేశ్వరి సమేత చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో గణపతి పూజతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం పుణ్యాహవచనం, పంచగవ్యం, క్షీరాభిషేకం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం అంకురార్పణ, అగ్నిప్రతిష్ఠాపన, ఆవరణ హోమం,మూర్తి హోమం,గణపతి మూలమంత్ర హోమం నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్‌ఐ రాములు

వాహనదారులు నిబంధనలు పాటించాలి

- ట్రాఫిక్ ఎస్‌ఐ ఆంజనేయులు

పటాన్‌చెరు టౌన్: ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్తే చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్‌ఐ ఆంజనేయులు హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం పటాన్‌చెరు బస్టాండ్ సమీపంలో ఆటో డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ రెడ్డి సూచనల మేరకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఓపెన్ జిమ్ కోసం వినతి



గచ్చిబౌలి: ప్రశాంతిహిల్స్, నాగాహిల్స్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని ప్రశాంతిహిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బుధవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి వినతిపత్రం అందించారు. అలాగే కాలనీ ప్రధాన ద్వారం నుంచి ఫుట్‌పాత్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అశోక్‌రెడ్డి, ఉపాధ్యక్షులు శేఖర్ రెడ్డి, ట్రెజరర్ జగదీష్, సభ్యులు విజయ్‌కరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఆరోగ్య కేంద్రం ప్రారంభం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): మహిళల అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రామచంద్రాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. కార్పొరేటర్లు బూరుగడ్డ పుష్ప నగేశ్, వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి, పట్టణ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు గోవింద్, బూరుగడ్డ నగేశ్, వెన్నవరం ఆదర్శ్ రెడ్డి, ప్రమోద్ గౌడ్, పరమేష్ యాదవ్, రాణి పాల్గొన్నారు.

హోలీ సంబరాలు


తారానగర్‌లోని బీజేపీ కార్యాలయంలో.. పార్టీ నాయకులు


నల్లగండ్లలోని అపర్ణ గ్రాండేలో హోలీ వేడుకలు

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి నల్లగండ్లలోని అపర్ణ గ్రాండేలో బుధవారం హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో చిన్నారులు, యువకులు, సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు. అలాగే శేరిలింగంపల్లి తారానగర్‌లోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

మైత్రి మైదానంలో..

పటాన్‌చెరు: మైత్రి మైదానంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. తేజుప్రియ పాడిన జానపద గీతాలు ఉత్సాహం నింపాయి. కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.


సంబరాల్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ,నాయకులు


కొండాపూర్‌లోని గౌతమి ఎన్‌క్లేవ్‌లో..